# Dravidian University Women Students Demand justice in Kathua Incident

16.04.2018

ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యార్థినీలు జమ్ము కాశ్మీర్‌లోని కతువా జిల్లాలో అతి దారుణంగా ఎనిమిదేళ్ళ చిన్నారి అసిఫాని అత్యాచారం చేసి చంపడంపై పెద్దెత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం వర్శిటీ మెయిన్ గేటు వద్ద వర్శిటీలో చదువుతున్న విద్యార్థినీలు మానవహారంగా ఏర్పడి చిన్నారి అసిఫా ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం వర్శిటీ ఆర్చి వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చిన్నారిని అత్యంత దారుణంగా అత్యాచారం చేసి చంపిన వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అసిఫాకు న్యాయం చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ సంఘటనపై దేశంలో ప్రతిఒక్కరూ స్పంది ంచాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా కఠినంగా హంతకులను శిక్షించాలనిడిమాండ్ చేశారు. అనంతరం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు డా.సత్యవాణి, డా.యశోద, మెర్సీరత్నారాణి, డా.విజయవర్ధిని, పరిశోధక విద్యార్థినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.






Justice
Asifa